

# అనంతతరంగం

అశ్వినీకుమార్

# అంకితమూ...

నాకో స్నేహం ఉంది
నా బాసలకు
నా వాసనలకూ
నన్ను నన్నుగా ఇష్టపడుతుంది
నా పిలుపు విని
గల గల నవ్వుతుంది
మిలమిల కనులు తడుపుతుంది
ఓ స్నేహమా –
ఈ వేదనలు
ఈ మోదం
నీకే అర్పణ, మరి అందుకోవూ?
ఈ కవితల పూల చెండుగాక
ఏమివ్వగలను –
నీ స్నేహపు మలయ పవనాలు
నన్ను హాయిగా తాకినపుడు
పరవశమే...
నీ ప్రేమరహస్యం నా మనసుకు తెలిసినపుడు
జన్మ జన్మల చైతన్యమే,
నీ గలగల నవ్వుల మోహన వీణ
సమ్మోహ పరచినపుడు మైమరపే...మరి!



నీ నిర్లక్ష్యం కర్కశంగా గాయ పరచినపుడు
తీయగానే నవ్వుకున్నా...
ఇన్ని పూలు నీ మెడలో వేసే చనువు లేక
నీ పరిమళాల దారిలో పరుస్తున్నా –
నీ అచేతనంలో అసూయావేశం కూడా
నాకు సువాసనలే మోసుకొచ్చాయి
ఆ: గతకాలపు ఫలక్‌నుమా మందిరపు వెలుగు చీకటుల
రహస్యాల ఇతిహాసపు గుసగుసలు నీతోనే
విన్నప్పటి రసానుభూతుల్లో ఇంకా విహరిస్తూనే వున్నా...

# తీరం....

చేతిలో చెయ్యి వేసి తీరం వెంట
కుచ్చిళ్ళు తడుస్తూ నువ్వు నావెంట నడుస్తుంటే..
నేను నీకంటిలో చుక్కల్ని చూస్తున్నా..
పట్టు తప్పి పడిపోతూ నా చొక్కా-
పట్టుకొని వంగి పోయావు చూడు.
అప్పుడే అనుకున్నా- నిన్ను
ఎప్పుడూ వదులుకోలేనని..
ఓ అల వచ్చి నిన్ను తడిపి
నప్పుడు-- నీవు నా గుండెల్లో
ఒదిగి పోయావు చూడు..
అప్పుడే అనుకున్నా.. నిన్ను
ఆజన్మాంతం అంతరంగంలో
దాచుకోవాలని..
నీ కాళ్ళ క్రింది ఇసుక జరిగి
పోయి నీవు నురగల్లో
నవ్వుతున్నావు చూడు...
-అప్పుడే అనుకున్నా,
నా సంతోషం నీ నవ్వులోనేనని..
తడి బట్టల్లో ప్రక్కనే కూర్చుని
నా కన్నుల్లో వెలుగులు నింపావు చూడు,
అప్పుడే అనుకున్నా నీతోనే
నా బ్రతుకు అర్థమని...



# పునర్భవం

నీ జ్ఞాపకాల గ్రావిటీతో
నన్ను క్రిందికి లాగబోకు...
నేను నక్షత్రాల లోకంలో
వెలగబోతున్నా...
శూన్యాంధకారంలో
కలవబోతున్నా...
వెలుగు వేగంతో
అనాగతంలో జన్మించబోతున్నా...
నిర్వాణించ పయనిస్తున్నా...
అవ్యక్త కృష్ణ బిలంలో
ప్రవేశించబోతున్నా...
విశ్వాంతరపుటంచుల
విస్ఫోటనం వీక్షించబోతున్నా...
సత్యాన్వేషణలో
ప్రస్థానం చేయబోతున్నా...
విద్యుత్ స్వప్న ప్రయాణంలో లాంచ్ కాబోతున్నా...
నీ జ్ఞాపకాల గ్రావిటీతో
నన్ను క్రిందికి లాగబోకు!





*Vallabhaneni Aswinikumar*

## Author :

01. Amaaha (Short Stories in Telugu)
02. Doora Theeraalalo (Travelogue)
03. Antharveekshanam (Essays)
04. Paarijaatam (Short Stories)
05. Naalo Nenu (Poetry)
06. Anantharangam (Poetry)
07. Siddhartha (Herman Hesse - In Telugu)
08. Agaadham (De Profundis - Oscar Wilde)
09. O Khaidi Veeragaadha (Ballad -Oscar Wilde)
10. Misimi Essays
11. Charlie Chaplin (Autobiography in Telugu)
12. Ariel (Shelley's Romance in Telugu)
13. D.D. Interviews
14. Prometheus Unbound (Shelley's Drama)
15. Adinois (Telugu - An Elegy by Shelley)
16. Byron Biography (Telugu)
17. Keats Biography (Telugu)

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Anantarangam**

* * *